# <u>భూమి విక్రయ పత్రం</u>

సరియగు తేదీ.13.02.2022 ఆదివారం రోజున (అమ్మకం దారు పేరు) తండ్రి.రాజయ్య R/o.కాళేశ్వరం, మం.మహాదేవపూర్, జిల్లా.జయశంకర్ భూపాలపల్లి గారు అను నేను (కొనుగోలుదారు పేరు), తండ్రి.కిష్టయ్య R/o.బ్రాహ్మణపల్లి మం.మహాదేవపూర్, జిల్లా.జయశంకర్ భూపాలపల్లి గారికి వ్రాయించి ఇచ్చు భూమి విక్రయ పత్రం ఏమనగా నాకు మహాదేవపూర్ 12వ వార్డు(మెన్ రోడ్డు)లో గల రెండు గుంటల స్వంత భూమిని నా అవసరాల నిమిత్తం గుత్తాగా విక్రయించుటకు నిర్ణయించుకొని సాక్షుల ముందర విక్రయించుచున్నాను. ఇట్టి స్థలమునకు గుత్తాగా రూ.3,00,000/-(అక్షరాల మూడు లక్షల రూపాయలు)లకు విక్రయించుచున్నాను. ఇట్టి విక్రయం రూపాయలు. 3,00,000/-(అక్షరాల మూడు లక్షల రూపాయలు) మొత్తం మీరు నాకు నగదుగా ఈరోజు అనగా తేదీ.13.02.2022 ఆదివారం రోజున యిచ్చినారు. కావున ఇట్టి స్థలమునకు సంబంధించిన నగదు పూర్తిగా సాక్షుల ముందర ముట్టినవి. ఈరోజు సదరు భూమిని కొలతలు చేసి మీకు స్వాధీన పరిచితిని. ఇట్టి స్థలానికి క్రింద తెలుపబడిన హద్దులతో సాక్షుల ముందర నేను మీకు విక్రయించినాను. ఇట్టి స్థలంపై నాకుగాని, నా వారసులకు గాని, నా బంధువులకు ఎలాంటి హక్కులు, అధికారములు ఉండబోవని, వీరితో పాటు ఇంకెవరి ఆక్షేపణలు ఉన్నను నేనే మీకు పరిష్కరించి ఇవ్వగలను. ఇట్టి విక్రయ పత్రం నా సమ్మతిన ఎవ్వరి ప్రోద్బల ప్రమేయము లేకుండా నేను మంచి స్పృహతో మరియు మంచి మానసిక స్థితి యందుండి సాక్షుల సమక్షములో చదువగా విని ఇట్టి అన్ని విషయాలు సరిగా ఉన్నవని చెప్పి వ్రాయించినవేనని అంగీకరించుచూ వ్రాయించియిచ్చిన భూవిక్రయ పత్రం సహి.

<u>ఇట్టి భూమికి గల హద్దులు:</u>

**తూర్పు :** **పడమర :**

**ఉత్తరం :** **దక్షిణం :**

<u>విక్రయ స్థలం విస్తీర్ణం & విక్రయ స్థలం విలువ:</u>

**విక్రయ స్థలం విస్తీర్ణం : 2 గుంటలు,** **విక్రయ స్థలం విలువ : రూ.3,00,000/-(అక్షరాల మూడు లక్షలు)**

<u>సాక్షులు :</u>

1.

2.

**అమ్మిన వారి సంతకం**

**(Prepared By Ashok Yadav)**